


# జీవన్మరణం

మణీంద్ర

శ్మశానం మధ్య వెన్నెల వెలుగులలో నీలూకళ్ళల్లో మెరుపు-

పదహారేళ్ళ వలపు-

ఇవేవీ నాక్కనిపించడం లేదు.

అసలు ఈ పరిచయం ఎలా పెరిగిందో-దేనికోసం దీనికి ఉత్సాహం చూపించానా- పదిగంటలయింది-ఈ వయస్సులో ఒంటరిగా-ఇలానాతో- ఎన్ని అబద్ధాలాడిందో ఈ అవకాశంకోసం- ఎందుకిలా ప్రేమిస్తూంది-ఏవుందని నాలో?

ఒక్కోసారి బలహీనుడయిన ఎదుటివాడు తిడుతున్నా జాలేస్తుందే తప్ప- మరేవీ చేయాలన్పించదు- ఈ మూడు రోజులూ నీలూని చూస్తూంటే అదే అనిపిస్తోంది.

జీవితంలో ఘోరమయిన పాప చేస్తున్నాను- ముఖ్యంగా వసుమతికి ఇన్‌డైరెక్ట్‌గా (నా?)-

"నీకూ నాకూ పెళ్ళి కాకపోతే"

"ఫరవాలేదు"

"ఎందుకని"

"ఎలాగా కాదని తెలుసుకాబట్టి"

ఆ కంఠంలోని నిర్ణయానికి చిన్నగా-క్షణంపాటు వళ్ళు జలదరించింది.

గట్టిగా ఊపిరి పీల్చాను.

"మరి మరి ఎందుకిలా"- ఎలాగ అడగాలో తెలియలేదు-

నా తడబాటు కనుక్కుంటూ- చిన్నగా నవ్వింది.

"నువ్వంటే నాకిష్టం"-

"అయితే నన్ను పెళ్ళి చేసుకోకపోతే- ఇక జీవితంలో-"

"లేదు చేసుకొంటాను"- అడ్డుపడింది. "నేను ఒక మగవాణ్ణి జీవితాంతం ఏడిపించాలని- నీతో మోసగింపబడిన తర్వాత అనుకొన్నాను".

"మోసమా- నీ చేతినయినా సరిగ్గా తాకలేదే"-

నవ్వింది- "ఆడదానికి శీలమే ముఖ్యమని బహుశా నీవు పెరిగిన పరిస్థితులు- చదివిన పుస్తకాలు చెప్పుండొచ్చు-కానీ,నాఅనుభవంలో నాకుమటుకు మనసే ముఖ్యం- అది నీ కంకితమయిందని చెప్పలేనేమో కాని ఏపని చేస్తూన్నా. ఏ విషయంలోనయినా- నువ్వే గుర్తొస్తుంటే దాన్నేమంటారు?- మొన్న నిద్రపోతూంటే నీపేరు కలవరించానట- మావదిన కూతురు చెప్పింది- శీలం పోయుంటే అలా ఏడ్చేదానినా- అంత ఆలోచించనేమో కూడా బహుశా- నా ఆలోచనల చుట్టూ పరిధిలా నీవు నిలబడ్డావు. అది దాటాలంటే- ఈ నా జీవితంలో మటుకు సాధ్యంకాదు"-

చలనం లేకుండా నీలూలో నిశ్చలత్వాన్ని చూస్తున్నాను. ఆమె లాగే ఆమెనే స్మరిస్తూ మిగతా ప్రపంచాన్ని మరిచిపోయేంత ప్రేమ లేదు నాకు- కానీ ..

"నేను ఊహించిన దానికంటే పిరికితనం ఎక్కువ వుంది నీలో. దానికి విమర్శించను కానీ- నీ వసుమతి సంగతి ముందే చెప్పివుంటే- నేనింతగా బాధపడేదాన్ని కాదు- కానీ ఒక్క విషయం మటుకూ ప్రార్థిస్తున్నాను- ఆ అమ్మాయినయినా పెళ్ళిచేసుకో ప్లీజ్"-

నెమ్మదిగా అన్నాను- "లేదు నీలూ- ఆ అమ్మాయిని తప్పక పెళ్ళి చేసుకొంటాను- క్షమించు. నీతో స్నేహభావంతో మెలగాలని తప్పితే-"

"దాస్- నిన్ను నీవే వంచించుకోవడానికి ప్రయత్నించకు- సరిగ్గా అర్థం చేసుకొన్నానో లేదో తెలియదు కాని- నీ మనస్తత్వం మీద ఒక నిర్ణయం మటుకూ ఏర్పడింది- నీలో ప్రతీ ఆడపిల్లనీ ఆకర్షించాలనే తపన ఉంది- అంతే- అంతకంటే నీకా మరోభావం లేదు- నాకు తెలుసు- ఆడపిల్ల నగ్నంగా నిలబడినా బహుశా తలొంచుకుంటావేమో- యీ విషయంలో మటుకు అది నీ పిరికితనమో- నీ ప్రియురాలిమీద ప్రేమో చెప్పలేను కానీ- ఏమంటావు!

నేనేం మాట్లాడలేదు

నిశీధంలో నిశ్శబ్దం కునుకు తీసింది.

"వెళ్దామా" అన్నాను.

"పద"

"ఒక్కదానివే ఇంటికెళ్ళగలవా"

"ఇంటివరకూ వచ్చిదింపు"

"ఎవరయినా చూస్తే"

"అలాంటప్పుడు అడగడం దేనికి" నవ్వి- "వెళ్ళిపోగలనులే, ఇలా రోజూ ఒంటరిగా వెళ్ళేటప్పుడు- మన ప్రేమకు- సారీ, నా ప్రేమకు పరీక్షగా ఉంటుంది"-

"మీ ఊరు ఎప్పుడు వెళ్తున్నావు"

"ఎల్లుండి"

"మళ్ళీ ఎప్పుడు కలుసుకోవడం"

"పెళ్ళిచేసుకొని వస్తాను – అదే కదా నీకోరిక –అప్పుడు ఫోన్ చేస్తాను –సరేనా"—

"సరే"—

• • •

ఇంటికొచ్చేసరికి వసూ ఉత్తరం టేబిల్ మీద ఉంది.

డియర్ –

నీవు ఉత్తరం వ్రాసి అగ్రోజు అయింది. ఎందుకు వ్రాయలేదని అడుగను. అడిగితే ఆడదానికి అసూయ అంటావు – మొదటిసారి ఇంతకాలం నీ నుండి ఉత్తరం రాకపోవడం–ఇదే చివరిసారి అవ్వాలి.

కోరికుంటే దారి దానికదే దొరుకుతుందనే నీకు నానుండివచ్చే ఇదే


**ఈ మధ్య నీ ఉత్తరాలలో ఏదో త్యాగం కనిపిస్తోంది. కానీ ఆడదానికి డబ్బు ఒకటే మానసికానందం ఇవ్వదు మిస్టర్ దాస్. ఒకవేళ నాకే ఆ డబ్బు మీద మమకారం అంతగా ఉండి వుంటే-నీవైపు కన్నెత్తి చూడటానికి అర్హతకనబడదు నీలో.**

ప్రశ్నకు నీ సమాధానం ఏమిటి- ఈసారి ఉత్తరంలో ఓ.సి. సంజాయిషీ చెప్పాలి తెలిసిందా—

అమ్మ బెంగుళూరు వెళ్ళింది వంట నేనే చేస్తున్నాను. 'బాగా చేస్తున్నానని' అన్నయ్య, 'నువ్వెందుకు చేయడం, వంటమనిషుండగా' అని డాడీ అన్నారు.

దాసూ-ప్రతీక్షణం నీ చిలిపితనమంతా జ్ఞాపకం వస్తోంది-ఎంత అదృష్టవంతురాలిని, నీవు దగ్గర లేకపోయినా నీ ఆలోచనలతో ఎంత ఆనందాన్ని అనుభవిస్తున్నానో-కానీ ఈ ఒంటరితనాన్ని భరించలేక పోతున్నాను. నీకు ఎంతో చెప్పాలి- ఎంతో వినాలి- ఉత్తరం వెంటనే రావాలి —

నీ
"వసూ"



ఏంచేయాలి - పెళ్ళి చేయడానికి వాళ్ళనాన్న ఒప్పుకోడు అంతస్తు దిగడు-ఇంటోవాళ్ళని దిగనివ్వడు- వెళ్ళి అడిగినా అంత ప్రయోజనముండదు-తనని పెళ్లిచేసుకొంటే- చేసుకున్నానని తెలిసిన మరుక్షణం అమ్మ బావిలోదూకుతుంది. కులాల పట్టింపులు అమ్మ అణువుఅణువులో జీర్ణించుకుపోయాయి

పోని ఇవన్నీ లెక్క చేయకుండా తనని తీసుకొచ్చి పెళ్లిచేసుకొంటే, ఆర్థికంగా సుఖపెట్టగలనా - ప్రేమ ఎంతకాలం కడుపునింపుతుంది? ఒకవేళ ఈ విషయం గురించి అంత ఆలోచించకపోయినా వసుతండ్రి- క్రూరత్వంలో ఆనందాన్ని నింపుకున్న మనిషేమో - పంతంకోసమయినా-తాళినితెంపి. మరో పెళ్ళి చేయగలడు కూతురికి.

మనిషి-తాను సృష్టించిన ఈ డబ్బుకిందే ఎంతనలిగిపోతున్నాడు!

నాకు విచిత్రంగా కనిపించేది ఒక్కటే ఈ సంఘంలో - సాధారణంగా మనిషి విధికింద నలిగితే జాలిపడడంతప్ప మరేమీ చేయలేకపోవచ్చు-కానీ మనిషే మనిషి ఆనందాని చంపడానికి ప్రయత్నించడం -తన బలాన్ని బలహీనుడిమీద ప్రయోగించడం-ఏమిటో ఈ మనస్తత్వాల స్వార్థం.

అయినా వసూ తండ్రికింత పట్టుదల ఎందుకు? కూతురికి తాను సుఖపడతాననే నమ్మకం ఉన్నప్పుడు - ఈ అనవసరపు పట్టుదలలు, హోదాలు ఎందుకో—

వసూకి ఉత్తరం వ్రాసాను.

డియర్ వసూ—,

నీ ఉతరం ఈరోజే అందింది- ఆర్రోజులకి కారణం మరేమీ లేదు- అలాగని నిర్లక్ష్యం అనుకోకు. మీ డాడీ నిన్ను ఉన్నతస్థాయి వాడికిచ్చి పెళ్లిచేయాలనే ఆలోచనలో ఉన్నాడు.అదేనాలో అభిమానాన్నే. కాంప్లెక్సునో తట్టిలేపుతోంది (నువ్వు సుఖపడవచ్చునన్న స్వార్థం కూడా యీ ఆలోచనలలో లేకపోలేదు).

నీవు దూరంగా-నీఆలోచనలతో మనస్సు భారంగా- అంతా అయోమయంగా ఉంది నీమీద ప్రేమ తగిపోయిందని మటుకూ ఆలోచించకు. నాకు ప్రేమమీద ఉన్న నమ్మకం తగ్గుతూందేమోననిపిస్తూంది.

వుంటాను
"నీదాస్"

కలిసినప్పుడు తెలియని-వీడినప్పుడు భరించలేని - ఆ క్షణాల విలువ అసలు భవిష్యత్తు గురించి ఆలోచించే అవసరమే లేకుండా- అప్పుడే హాయిగా ఉండేది. తనకీ, నాకూ పెళ్ళి కాకపోతే - ఎవరో గుండెను పిడికిలితో గట్టిగా పిసుకుతున్నట్టనిపించింది.

నీలూని అనవసరంగా టెంప్ చేశాను-తను చెప్పిన బలహీనత నాలో వుందేమో!

నెలరోజులలోనే ప్రేమని ఎంత గట్టిగా అలేసుకుంది ఎంతగా ఎదిగిపోయింది ఆ నెలరోజుల్లో - అనుభవం మనిషిని ఎంత ఎదిగిపోయేటట్టు చేసుంది!

పదహారేళ్ళవయస్సులో ఆడదాని మనస్సు కాల్చిన ఇనుములాంటిది. సరిగ్గా ఉపయోగించుకోకపోతే కాలుస్తుందేమోకూడా' అన్న అభిప్రాయం కలిగింది నీలూని చూస్తే.

నన్ను మరచిపోగలుగుతుందా!

విలువలేని ఆలోచనలతో విలువయిన భవిష్యత్తులోని ఆ రెక్కల్లకాలం భూతకాలంలోకి మారింది.

ఒకరోజున అమ్మ అడిగింది.

"ఒరేయ్ దాసూ! లక్ష్మిని పెళ్ళి చేసుకొంటావా"

"అప్పుడే ఏంతొందర"

"తొందరేమిటి-ఏసంగతి వాళకి చెబ్తే మామయ్య మరోసంబంధం చూసుకొంటాడు. చిన్నవయస్సులో చేసుకొంటే పిల్లలు పెద్దతనంలో చేతికందుబాటుగా ఉంటారు"-

"ఉద్యోగం రానీ"

"అదేవసుంది-అయినా నీనిర్ణయం చెబితే"—

"అమ్మా పెళ్ళి నాసుఖం కోసం చేసుకోనా—మీ అందరికోసం చేసుకోనా"- నెమ్మదిగా అడిగాను.

"అదేమిటిరా - విచిత్రంగా మాట్లాడతావు—పెళ్ళంటే నూరేళ్ళ పంట—నీ జీవితం సుఖప్రదం కావాలనే కోరుకుంటాంకానీ—మాకోసం చేసుకోవడమేమిటి"—అమ్మ కళ్ళల్లో- ఆశ్చర్యంలో అనుమానం లీలగా మెదిలినట్లనిపించింది. అమ్మకి మాచాయగా వసుమతి సంగతి తెలును- నేను వైజాగ్ లో చదివేటప్పుడు ఎవరో యీసంగతి ఇక్కడ చెప్పినట్లు- అప్పుడప్పుడు అమ్మ ప్రవర్తనలో ఊహించాను. నవ్వాను- ఊరికనే "అడిగాను. మీరంతా నా సుఖంకోసం తాపత్రయ పడుతుంటే నాకంతకంటే కావలిసిందేముంది"-

అప్పుడే చెబుదామనుకున్నాను. కానీ అంత తొందరగా ఘర్షణ పడడం అనవసరం- వాళ్ళ మనసులు పాడుచేయడం తప్ప ఫలితం మటుకూ శూన్యం. వీళ్ళరక్తం పంచుకొని పుట్టి- ఇరవయి మూడేళ్ళు వీళ్ళ దగ్గర పెరిగి- ఆమాత్రం వాళ్ళ మనస్తత్వాల్ని అర్థం చేసుకోలేనా-

వసుమతి నుంచి ఉత్తరాలు వస్తున్నాయి.

జవాబులు వ్రాస్తున్నాను- కానీ ఎందుకో అప్పుడున్నంత నిర్మలత్వం లేదు ప్రేమలో - కానీ నా నిర్లిప్తతను మటుకు కనబడనివ్వడం లేదు ఉత్తరాలలో.

* * *

అనుకోని విధంగా ఒకరోజు నీలూ నుండి ఉత్తరం వచ్చింది.

డియర్ దాసూ,

నీ పరిచయం కాకముందు నా జీవితం గురించి ఆలోచించేదాన్ని కాదు, ఎక్కువగా ఊహల్లో బ్రతికేదాన్ని. కానీ, నీ పరిచయం అయిన తరువాత నిజజీవితంలో భవిష్యత్తు గురించి ఆలోచించడం మొదలు పెటాను

నా ఆలోచనలోని ఊహ నిజమయింది. ఎలాటి మొగుడయినా, ప్రతి నిమిషం పరాయి మొగాడి గురించి ఆలోచిస్తుంటే ఊర్కుంటాడా! భర్తగురించి ఇలా వ్రాస్తాం దేమిటి అనుకోకు. మొదట్లోనే విలువ పోగొట్టుకున్నాడు. నా దృష్టిలో-

మొదట్నుండీ అతన్ని ప్రేమించిన వాళ్ళు, ప్రాకులాడిన వాళ్ళు' అంటూ ఒక లిస్ట్ చదివాడు. అంతగా పట్టించుకోలేదు. ఆడదానికి అసూయ ప్రేమలోనే ఉంటుంది. కొంత కాలానికి ఇంత చెబ్తున్నాడు కదాని నీగురించి చెప్పాను. తరువాత చనువు తగ్గించాడు- జోక్ ఏమిటో తెలుసా- నిన్ను మా ఊరొచ్చి చూసాడట. అమ్మాయిలా ఉన్నావంటూ చాల విమర్శించాడు. కానీ ఒక్క విషయం- నాకెందుకో ఇక బ్రతకాలన్న కోరిక చచ్చి పోయింది. మనిషికి ఓకోరికో, ధ్యేయమో ఉంటే అది తీర్చుకోవడానికి దారో లేక దేవుడిమీద- తీర్చమని భారమేసి బ్రతకవచ్చు. హాయిగా నన్ను నీ ఆలోచనలలో బ్రతక నివ్వకుండా ప్రతిక్షణం ప్రతిబంధకాలే. అందుకే ఇక్కడ నుంచి దూరంగా వెళ్ళిపోదామనుకుంటున్నాను. నీ జీవితానికి మటుకు అడ్డురాను. బ్రతకగలిగితే- బ్రతుకుతాను, లేకపోతేలేదు. యీ రెండింటి మీదా ఆశాలేదు- ఆలోచనా లేదు. కాని ఆ దేవుడ్ని ఒకటి మటుకూ కోరుతున్నాను- నా భర్త మటుకు (ఉసురు) మీ జీవితంలోకి రాకూడదు. వసుమతిని అడిగినట్లు చెప్పు- బహుశా నాగురించి తనకి చెప్పేంత ధైర్యం నీకులేదు కదూ- ఉంటాను-

మీ పెళ్ళికి ఎక్కడున్నా నా అభినందనలు- ఆశీర్వాదాలు (నీకంటే ఎదిగి పోయా సుమా మానసికంగా.)

-నీలూ

స్థాణువులా నిలబడిపోయాను.

వీచేగాలికి చేతిలో ఉత్తరం రెపరెప లాడుతోంది. దాని కదలిక నాలో ఎలాంటి కదలికనూ తీసుకు రావడంలేదు కలలోనయినా ఊహించలేనివి, జీవితంలో అనుభవాల్లోకి మారుతున్నాయి.

మనస్సుకి ఎంత బలాన్నిచ్చాడా ఆదేవుడు. తన జీవితాన్ని నాశనం చేసుకోవలసినంతగా నొక్కిపెడ్తుందా యీ ప్రేమ బంధం.

వసూ తండ్రి జ్ఞాపకం వచ్చాడు.

మనిషిమీద మనిషికే ఎక్కువ ఇన్ఫ్లూయెన్స్ ఉంటుందేమో విధి కంటే. అసలు వసూని తీసుకొచ్చేస్తే ఏమవుతుంది సుకుమారంగా పెరిగిన తనని అన్నివిధాలా సుఖపెట్టగలనా- అందరీ మరచిపోయి, కాదనుకొని బ్రతగలమా ?

జీవితాంతం వరకూ- నా సాహచర్యం సంతృప్తిని కలిగిసుందా — అప్పుడంటే- బాధ్యతంతా పెద్దవాళ్ళదే కాబట్టి- ఒకరిమీద ఒకరికి పూర్తి "కాన్ సెన్ట్రేషన్" ఉండేది - బాధ్యతలతో మనిషికి డైవర్షన్ వస్తుంది-మరి అప్పుడు పెళ్ళయిన తరువాత? ?

ఎవరయినా ఒడ్డున నించుని మంచి సలహా ఇస్తే బావుండును. అసలు మనిషికి ప్రేమించాలన్న ఒక అర్హత ఉండాలేమో— నిరు



చర్చ

పరీక్ష హాల్లో రవణ, రఘు గట్టిగా మాటాడుకుంటున్నారు వాచర్ రెండు మూడు సార్లు హెచ్చరించాడు వాళ్ళు మాటలు ఆపలేదు.

"ఇది పరీక్షహాలనుకున్నారా సంతననుకున్నారా?" కోపంగా అన్నాడు వాచర్

"క్వశ్చన్ పేపర్ చూడండి భారతదేశపు ఎగుమతి, దిగుమతుల గురించి చర్చింపుడు అనుంది" అన్నాడు రవణ వాచర్‌తో

-బి ఆనందరావు (కర్నూలు,


GOLDEN OPPORTUNITY



1st Prize RS. 1,000/-

2nd Prize All World 4 Band Transistor Costing Rs. 260/-



3rd Prize American Design Saree Costing Rs. 145/-



దిగువ తెలిపిన ఖాళీలను సరియైన సమాధానాలతో నింపండి.

* అమెరికాను ఎవరు కనుగొన్నారు———(కొలంబస్/వాస్కోడిగామా/మెథెకా)

* భారతదేశపు ఆఖరి మొగల్ చక్రవర్తి ఎవరు———(ఔరంగజీబు/బహదూర్‌షా జాఫర్/షాజహాన్)

* భారతదేశపు అగ్రగణ్యమైన కాగితంమిల్లు ఏది———? (టిటఘర్/బల్లార్‌పూర్)

* ప్రపంచంలోకెల్లా పెద్ద ద్వీపం ఏది ——— ? (మెడగాస్కర్/గ్రీన్‌లాండ్/న్యూజిలాండ్)


నిబంధనలు, షరతులు

ఒక కుటుంబం నుంచి ఒక సొల్యూషన్ మాత్రమే తీసుకోబడును. బహుమతులు సగం రేటుకే ఇవ్వబడును. ప్రొమోటర్ల నిర్ణయం తుది అయినది, బద్ధమై వుంటుంది. ఢిల్లీ జూరిస్డిక్షన్. గెలుపొందిన వస్తువులకు సంబంధించి పోస్టేజి, ప్యాకింగ్ మొదలైనవి గెలుపొందినవారే భరించాలి.

మీ ఎంట్రీలను హిందీ, ఇంగ్లీషులలో పంపండి. ఫలితాలకు 40 పైసల సాంపులు పంపాలి. ఆఖరు తేదీ 16-4-1979

JULLY ENTER PRISES (AB)

713/2, Gandhi Nagar, Delhi-110031




నచ్చిన దృశ్యం

"మా సినిమాలో మీకు బాగా నచ్చిన రెండు దృశ్యాలు చెప్పండి" ప్రివ్యూ చూసిన ఒక క్రిటిక్ని అడిగాడు నిర్మాత సిత్యానందం

"అలాగే! నాకు నచ్చినవి రెండే రెండు దృశ్యాలు. ఒకటి విశ్రాంతి రెండు శుభం

–ఎస్.ఎన్. మూర్తి (హైదరాబాద్)

ద్యోగం నిస్పృహాయతను పెంచుతుంది-ప్రేమ కిలాంటివేమీ అడ్డురావు అనుకొనే పెద్దఅందరూ ప్రేమికుల్ని ఏం చేయాలో తెలియక చంపేసేవారే చివరికి.

ఒక్కటిమటుకూ పూర్తిగా నిర్ణయించుకున్నాను- వసూ లేకుండా బ్రతకలేను.

• • •

ఇంటర్వ్యూకని బెంగుళూరు నుంచి కాల్ వచ్చింది.

వసూకి ఉత్తరం వ్రాద్దామనుకున్నాను. ఇంటర్వ్యూలకెళ్ళినప్పుడు నాకొచ్చినంత నిరిపత ఇంకా తనలో రాలేదు. అనేకత్వాన్ని నమ్ముకొని నాకొచ్చేసినట్లే కలలు కంటుంది.

ఇప్పుడు మనిషిలోని సామర్థ్యం కంటే- ఉద్యోగం ఇచ్చే మనిషికే ఎక్కువ ప్రాధాన్యత వుందని తనకి తెలియదు.

ఇంటర్వ్యూలో పూర్తి సంతృప్తి కలిగింది-ఉద్యోగం రావడం, రాకపోవడం వేరేవిషయం.

బెంగుళూరు నుంచి వచ్చేసరికి వారం రోజులు పట్టింది. అమ్మ నడిగితే ఉత్తరాలేవీ రాలేదని చెప్పింది. అంటే దాదాపు పదిహేను రోజుల నుండి వసూ నుండి ఉత్తరంవచ్చి

ఎందుకని-నాలో పెరిగిననిర్లిప్తతే తనలోనూ పెరిగిందా లేక తండ్రి మనస్సు మార్చేసాడా-నే ఆలోచించలేక పోయాను.

ఎదురు చూస్తున్న ఉత్తరం వసూ దగ్గర్నుండి ఆరోజే వచ్చింది.

ఆలస్యానికి ఆతృత-వచ్చిందన్న ఆనందం మిళితమయి- గబగబా చదవడం మొదలెట్టాను.

"దాసూ!"

సంబోధనలో మార్పు ఆశ్చర్యాన్ని కలిగించింది.

సరిగా తొమ్మిదో తారీఖున-అంటే నా పెళ్ళికి ఏడురోజుల వ్యవధి ఉందనగా ఈ ఉత్తరం వ్రాసాను. జవాబు రాలేదు. పన్నెండవ తారీఖున మరో ఉత్తరం వ్రాసాను దానికీ జవాబు లేదు. బహుశా నీవు నే వ్రాసిన ప్రకారం నాకు సేషన్కి వచ్చేంత ధైర్యం లేదనుకొని ఉండొచ్చు. నీకోసం రెండుగంటలు సేషన్లో ఎదురుచూశాను. దానికి ముందు నుండీ అనుమానంగానే వుంది. అన్నయ్య స్టేషన్కి వచ్చాడు. అదంతా ఇప్పుడనవసరం. ముఖ్యంగా ఈమధ్య నీ ఉత్తరాలలో ఏదో త్యాగం కనిపిస్తోంది. కానీ ఆడదానికి డబ్బు ఒకటే మానసికానందం ఇవ్వదు మిస్టర్ దాస్. ఒకవేళ నాకే ఆ డబ్బుమీద మమకారం అంతగా ఉండివుంటే-నీవైపు నేను కన్నెత్తి చూడటానికి-ఏకోణంనుంచి చూదినా-అర్హత కనబడదు నీలో నాకు.

చివరికి ఇంత స్వార్థానికి ప్రేమ అనే పదాన్ని ఉపయోగించుకుంటూ వని-లేదా ఇంత పిరికితనాన్ని జీర్ణించ చేసుకొంటావని అనుకోలేదు. కానీ త్యాగానికి ఫలితం మటుకు కలుగబోదు.

ఈ ఉత్తరం నీకందేసరికి-నాలో ప్రాణం ఉండదు-ఉండనివ్వను.

నా జీవితం ఒకప్పటి దాస్కే అంకితం

నా ఉత్తరం బాధపెడితే, వడితే క్షమించు.

గుడ్ బై

వసుమతి

"వసూ"-అప్రయత్నంగా గట్టిగా అరిచాను.

పెదాలలో తడి అరిపోతోంది.

శరీరమంతా స్వేద బిందువులతో నిండిపోతోంది

గొంతుమట్టూ ఎవరో గుడ్డతో బిగించినట్లు-

గుండెను ఎవరో నొక్కి పెట్టినట్టు-

"అన్నయ్యా-" తమ్ముడు తట్టుతున్నాడు

కొద్దిగా ఈ లోకంలోకి వచ్చాను

గుండె స్పీడుగాకొట్టుకొంటూంది

వణుకు వళ్ళంతా పాకింది

"నాకేమీ ఉత్తరాలు రాలేదా, నేను బెంగుళూరు వెళ్ళినప్పుడు"— వాడు తటపటాయిస్తున్నాడు.

"చెప్పు"–వాడి భుజాన్ని గట్టిగా పట్టుకొన్నాను.

రెండొస్తే చదివి చింపేసిందిఅమ్మ

"ఉందా ఇంట్లో" - గౌరవం, సంస్కారం రెండూ నశించాయి.

"లేదు, బయటకు వెళ్ళింది"

కుర్చీలో కూలబడ్డాను.

వసూ పంతం నాకు తెలుసు.

నడిపే వాని చేతకానితనానికి నమ్ముకు నేవాళ్ళు నాశనంకాక తప్పదు

అమ్మ ఎంత నీచవుపని చేసింది: అయినా అమ్మననేంలాభం!

ఆలోచనలతో నిర్ణయాన్ని తీసుకోలేని నిస్పృహాయత-నా పిరికితనంలో రాక్షసత్వం - రెండు జీవితాల్ని నాశనంచేసింది. ✻